

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.3, కనిష్ఠం 23.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు



సోమవారం 21 అక్టోబరు 2024



కోటలోని కోనేరును నవీకరణ చేస్తున్న దృశ్యం



• ఉట్నూర్ గోండుల కోటలో జరుగుతున్న పనులు

• నిర్మాణంలో ఉన్న గోండుల కోట ప్రధాన ద్వారం

పర్యాటకంపై.. పట్టింపేదీ?

- ఉమ్మడి జిల్లాలో నత్తనడకన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి
- తప్పని అటవీ శాఖ అడ్డంకులు
- పలుచోట్ల కొనసాగుతున్న పనులు
- ఉట్నూర్‌లో నెమ్మదిగా గోండుల కోట సుందరీకరణ
- పర్యాటక అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆదివాసీ గిరిజనులు



ఉట్నూర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్న ప్రభుత్వం.. కోట్లాది రూపాయాలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. అడవుల జిల్లాగా పేరుపొందిన ఆదిలాబాద్ జిల్లాలో సింహాద్రి పర్వత పంక్తుల్లో కొలువుదీరిన అందా లను కాపడడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించక ఉమ్మడి జిల్లాలోని పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలని భావించింది. దట్టమైన అడవులు, పక్షుల కిలకిల రాగాలు, వన్యప్రాణులు దూకుడు, జలజలపారే జలపాతాల పరవళ్లు, కొండకోనల్లో కొలువైన ఆదివాసీల దేవతలు ఆదిలాబాద్ జిల్లా సొంతం. అంతేకాకుండా నాటి రాజుల పాలనకు కూడా అడ్డాలుగా ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో నిమ్మల రాయుడి పాలన, ఉట్నూర్ ప్రాంతంలో గోండురాజుల పాలనకు నిలువటద్దాలుగా గడీలు(కోటలు)ఉన్నాయి.

జలపాతాల వద్ద పనులు

ఉమ్మడి జిల్లాలోని కుంటాల జలపాతం, సప్తగుండాల జలపాతాల సమీపంలో అభివృద్ధి పనులు చేయడానికి ప్రభుత్వం 2018-19లో పూను కుంది. పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో పల్లె ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకోవాలని తద్వారా ప్రభుత్వానికి సైతం నిధులు రావాలని భావిస్తోంది. కానీ అటవీ ప్రాంతాలలో ఉన్న జలపాతాల వద్ద నిర్మాణాలు చేయడానికి అనుమతులు ఇవ్వడం లేదు. దీంతో కూడా అభివృద్ధి పనులు నత్త నడకన నడుస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొం టున్నాయి. పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో పాటు పురావస్తు శాఖ ఆధ్వర్యంలోని పనులు మంజూరు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాల జలపాతం సమీపంలో పర్యాటకుల కోసం రిసార్ట్, కంపౌండ్‌వాల్, రెసెప్షన్ సెంటర్ ని ర్మించ డానికి ప్రయత్నాలు చేయడంతో అటవీ శాఖ అనుమతులు లభించక పోవడంతో కుంటాల గ్రామ సమీపంలో రూ. 381.60 లక్షలతో నిర్మాణాలు కొన సాగిస్తున్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సప్త గుండాల ప్రాంతంలో ఉన్న జలపాతాల సమీపంలో అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా అక్కడ కూడా అటవీ శాఖ అడ్డంకులు రావడంతో పనులను అక్కడ కాకుండా ఇతర ప్రాంతాలలో చేపడుతున్నారు.



• నిర్మాణం పూర్తి కావొస్తున్న ఆడిటోరియం



• వాడిగూడ లేక్‌వి వద్ద నిర్మించిన రెస్టారెంట్

సప్తగుండాల సమీపంలో చేపట్టాల్సిన రెస్టారెంట్‌ను వడిగూడ ప్రాజెక్టు దగ్గర నిర్మించారు. అంతేకాకుండా సప్తగుండాల జలపాతాల సందర్శనకు వచ్చే పర్యాటకులు మార్గవాయి, వాడిగూడ ఆడ ప్రాజెక్టు ప్రాంతాలలో బస చేయాల్సి ఉండేలా ప్రణాళికలు చేశారు. ఈ మేరకు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా మరికొన్ని పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

నెమ్మదిగా సుందరీకరణ పనులు

ఉట్నూర్ పట్టణంలోని గోండుల కోట సుందరీకరణ పనులు సైతం నెమ్మదిగానే కొనసాగుతున్నాయి. పనులు ప్రారంభించి ఏడాది కావస్తున్న 50 శాతం పనులు కూడా పూర్తికాక పోవడం పట్ల గిరిజనులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రూ.4 కోట్లతో కోట పునరుద్ధరణ, కోనేరు సుందీరకరణ, పనులు కొనసాగుతున్నాయి. ఆడి టోరియం పనులు పూర్తి కావస్తున్నాయి. అంతేకాకుండా రిటైనింగ్ వాల్ పనుల కోసం బండరాళ్లను కరీంనగర్ ప్రాంతం నుంచి ప్రత్యేక ఇటుకలను రాజమండ్రి ప్రాంతం నుంచి తెప్పించి పనులు చేపడుతున్నారు. ఏది ఏమైనా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులు వేగవంతం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదు

: ఆత్రం రాహుల్, మాజీ సర్పంచ్, కొత్తగూడ(జి) గ్రామం



ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న అభివృద్ధి పథకాలను అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడం సరైనది కాదు. పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పుడు అటవీ శాఖ అనుమతులు కూడా ఇప్పించి పనులు సత్వరంగా పూర్తయ్యేలా చూడాలి. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో చేటప్టిన గోండుల కోట నవీకరణ పనులు వేగవంతం చేయాలి.

మంజూరైన పనులు కొనసాగుతున్నాయి

: రాథోడ్ భీంరావు, ఈఈ, ఉట్నూర్



పర్యాటక, పురావస్తు శాఖల ఆధ్వర్యంలో మంజూరైన పనులు కొనసాగుతున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గోండుల కోటతో పాటు కుంటాల జలపాతం, మిట్ట జలపాతానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. గోండుల కోటలో పురావస్తు శాఖ పనులను అధికారులు చూసుకుంటున్నారు.

సంక్షిప్త సమాచారం

ఫుడ్ టాస్క్ ఫోర్స్ తనిఖీలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆదివారం ఫుడ్ సేఫ్టి టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తనిఖీల్లో భాగంగా పట్టణంలోని పలు హోటళ్లతో పాటు స్వీట్స్ షాప్‌లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధ రంగులతో పాటు కుళ్లిపోయిన మాంసాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. అనంతరం నిబంధనలు పాటించని పట్టణంలోని పలు హోటళ్లు, స్వీట్స్ షాప్స్ యజమానులకు నోటీసులు అందజేసినట్లు బృందం హెడ్ వి.జ్యోతిర్మయి తెలిపారు.

'కాలనీ అభివృద్ధికి కృషి'

బోథ్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): సాయి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. శనివారం రాత్రి సాయినగర్ కాలనీలో బతుకమ్మ ముగింపు ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్, ప్రెసిడెంట్ ప్రపోజ్ చందర్‌రెడ్డి, తదితరులున్నారు.

24న పోరుబాట : చైర్మన్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతుల పక్షాన ఈనెల 24న ఆదిలాబాద్‌లోని రామ్‌లీలా మైదానంలో పోరుబాట కార్యక్రమాన్ని చేపడు తున్నామని, ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరు కానున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. ప్రతిఒక్కరూ హాజరు కావాలని కోరుతూ ఆదివారం పలు కాలనీల్లో చైర్మన్ ప్రచారం నిర్వహించారు.

గడ్డి తీగలను తొలగించరూ!

భీంపూర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): 11 కేవీ విద్యుత్ లైన్ అయినందున విద్యుత్ సరఫరా ఏ క్షణంలోనైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగవచ్చు. ఈ విషయమై విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ పోల్‌కు అలుముకున్న తీగలను తొలగిస్తే మెరుగైన విద్యుత్ సరఫరా అందించవచ్చు. ఇది మండలకేంద్రంలోని శివారులో ఉందని స్థానికులు తెలిపారు.



11 కేవీ పోల్ చుట్టూ గుత్తిగా అల్లుకున్న గడ్డి తీగలు

దీపావళి పూజలకు సిద్ధమవుతున్న ఆదివాసీలు

ఇంద్రవెల్లి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసీ గిరిజనులు వైభవంగా నిర్వహించే దీపావళి పండుగ నిర్వహణకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా దీపావళి పండుగ సమీపించడంతో పాటు ప్రస్తుతం దసరా పూజలు కొనసాగుతుండంతో దేవతలకు నైవేద్యం కోసం దీపావళి వేడుకల్లో యేత్మసూర్ దేవతలకు దీపారాధన కోసం నైవేద్యం తయారీకి కోసం స్వచ్ఛమైన నువ్వుల నూనె తయారీలో గ్రామీణ ప్రాంత ఆదివాసీలు నిమగ్నమయ్యారు. దీపావళి పూజల్లో భాగంగా ఆదివారం మండలంలోని పొల్లుగూడ గ్రామంలో గానుగ ద్వార నువ్వుల నూనె తయారీ పనులు చేస్తూ ఆదివాసీలు బిజీబిజీగా ఉన్నారు.



పొల్లుగూడలో గానుగ ద్వారా నువ్వుల నూనె తయారీ చేస్తున్న ఆదివాసీలు

• మరో మూడు రోజుల్లో ప్రారంభం కానున్న గుస్సాడీ వేడుకలు

బోథ్(ఆంధ్రజ్యోతి): మరో మూడు రోజుల్లో ప్రాంభం కానున్న గుస్సాడీ వేడుకలకు ఆదివాసీలు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే గుస్సాడీ వేషాలు వేసి గిరిజన గ్రామాల్లో అందుకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. డప్పు, డోలు, నెమలి, ఈకల పోటీలు సిద్ధం చేసుకుంటున్నారు. బోగి పండుగతో ప్రారంభమయ్యే ఈవేడుకలు వారం రోజుల పాటు గిరిజన గ్రామాల్లో కొనసాగుతాయి. వారం రోజుల పాటు జరుపుకునే పండుగకు గిరిజన గూడేలా వారు సిద్ధమవుతున్నారు.



బోథ్‌లో గుస్సాడీలు ధరించే నెమలి ఈకల టోపీలను సిద్ధం చేస్తూ..



నివాళులర్పిస్తున్న అభిమానులు, బీజేపీ నాయకులు

ఘనంగా రాథోడ్ రమేష్ జయంతి

ఉట్నూర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి)ఉట్నూర్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్ నివాసంలో ఆదివారం రాథోడ్ రమేష్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాథోడ్‌రమేష్ తనయుడు, బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాథోడ్ రమేష్ ఉమ్మడి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా లోక్‌సభ సభ్యులుగా, ఖానాపూర్ ఎమ్మెల్యేగా సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆడే ధన్‌లాల్, మాజీ జడ్పీటీసీ సాడిగే గంగన్న, బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు సాడిగే రాజేశ్వర్, బింగి వెంకటేశ్, సీపతి లింగాగౌడ్, శ్రీనివాస్, పవార్ దేవిదాస్, తన్నీరు సతీష్, కాల్వ రవి, తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే



కొమురం భీం విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

ఇంద్రవెల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కొమురం భీం ఆశయాల సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని హీరాపూర్ గ్రామంలో భీం మనవడు కుమ్రం సోనేరావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్, జంగిల్, జమిన్ కోసం ఆదివాసీల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం అన్నారు. అటవీ హక్కుల సాధనకు నిరంతరం పోరాడారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ భీమ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పూర్కు బాపూరావు, సిరికొండ మాజీ జడ్పీటీసీ రఘురామ్, ఆదివాసీ సంఘాల నాయకులు తోడసం నాగోరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూర్క చిత్రు తదితరులు పాల్గొన్నారు.

• గ్రామాభివృద్ధికి కృషి

గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని డోంగర్‌గావ్ గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోవా భీంరావు, పెందోర్ బాదు, మడావి సురేష్, మడావి లచ్చు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, నాయకులు సోన్ కాంబ్లే జితేందర్, ఎండీ.జహార్, పడ్ వరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

భైంసా, అక్టోబరు 20: డీఎస్సీ ద్వారా ఉద్యోగానికి ఎంపికై విధుల్లో చేరిన ఉపాధ్యాయులందరూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కంకణబద్దులవ్వాలని మాల ఐక్యవేదిక ముథోల్ నియోజక వర్గ అధ్యక్షులు శంకర్ చంద్రే, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) ముథోల్ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే, భైంసా డివిజన్ కన్వీనర్ ధర్మాజీ చందనేలు పిలుపునిచ్చారు. ఆదివారం భైంసాలోని బుద్ధవిహార్‌లో ముథోల్ నియోజక వర్గ టీమ్ ఆధ్వర్యంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విధుల నిర్వాహణ పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ సమయ పాలనను పాటిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంకితమవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాధ్యతాయుతంగా పాటుపడాలని అకాంక్షించారు. ఇందులో టీమ్ ,మాల ఐక్య వేదిక ముథోల్ నియోజక వర్గ, భైంసా డివిజన్ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. ఎంబీబీఎస్‌లో సీట్ సాధించిన అస్మిత పింగ్లేను సైతం ఘనంగా సన్మానించి అభినందించారు.

విద్యుత్ అధికారులను సన్మానించిన గ్రామస్థులు

దిలావర్‌పూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ శాఖ అధికారులను ఘనంగా సన్మానించారు. మూడేళ్లుగా విద్యుత్ లైన్‌మెన్‌గా మెరుగైన సేవలందించిన శ్రీనివాస్ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నిర్మల్ పట్టణానికి వెళ్లగా దిలావర్‌పూర్ మండల కేంద్రానికి సుధాకర్ నూతన లైన్‌మెన్‌గా వచ్చారు. శ్రీనివాస్‌తో పాటు కొత్తగా వచ్చిన సుధాకర్‌ను గ్రామ పంచాయతీలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తులకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తానని కొత్త లైన్‌మెన్ సుధాకర్ ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో అడెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ ధని రవి, మాజీ వార్డు సభ్యులు ఉదిరిగి సాయినాథ్, కోడె శ్రీనివాస్, కుంట గంగారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సహాయకుల
జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ అర్బన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సాంకేతిక సహాయకుల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక టీఎన్జీవో భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వెల్మల ప్రభాకర్, అధ్యక్షులుగా కేవీ రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కేవీ రమణ, కోశాధికారిగా వి. సాయి చరణ్, ఆర్. రవిప్రకాష్, ఉపాధ్యక్షులుగా దత్తాద్రి, బి. మాధురి, కార్యనిర్వాహక సభ్యులుగా బి. ప్రశాంత్, రాజశేఖర్, వి. సురేష్, నారాయణ, సిహెచ్ పోశెట్టి, దినేష్, సొన్న పోశెట్టి, ఎల్. గంగాధర్, యోగేష్, గౌరవ సలహాదారులుగా ఏ. సంజీవ్ కుమార్, కే. రవీందర్, స్వరాజ్‌లను ఎన్నుకొని ఘనంగా సన్మానించారు.

మాజీ కేంద్ర మంత్రిని కలిసిన మోర్చా అధ్యక్షుడు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లాల్ సింగ్ ఆర్యను ఆదివారం జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సభ్యత్వ సేకరణ లక్ష్యం పూర్తికి ఆదేశించినట్టు సాగర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌లోని దివ్య నగర్, అయ్యప్ప ఆలయం, దత్తాత్రేయ నగర్, ఏఎన్ రెడ్డి కాలనీ, శాస్త్రినగర్ ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

నేటి నుంచి సంగ్రహణాత్మక 2 పరీక్షలు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్నీ యాజమాన్యాలు సోమవారం నుండి ఈ నెల 28 వరకు సంగ్రహణాత్మక పరీక్షలు 2 నిర్వహించాలని డీఈవో రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే అన్ని పాఠశాలల యాజమాన్యాలకు పంపినట్టు పేర్కొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడి ఆటల్లో రాణించాలి


జిల్లా జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్న క్రీడాకారులు

దిలావర్‌పూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : క్రీడా స్ఫూర్తితో ఆడుతూ ఆటల్లో రాణించాలని జూనియర్స్ ఖోఖో పోటీల కన్వీనర్, లిటిల్ స్కాలర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ అన్నారు. ఆదివారం లిటిల్ స్కాలర్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా జూనియర్ బాల బాలికల ఖోఖో జిల్లా జట్ల ఎంపిక ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికంగా, శరీరకంగా దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ప్రతి క్రీడాకారుడు ఓటమితో కుంగిపోకూడదని అలా అయితే భవిష్యత్తులో రాణించలేమన్నారు. మరింత పట్టుదలతో గెలుపుకోసం పోరాడాలన్నారు. జూనియర్ బాల బాలికల ఖోఖో ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లలో స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడాస్ఫూర్తితో ఆడి జిల్లా జట్టులో స్థానం కోసం పోటీపడాలన్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా ఉంటాం

● టీజీడబ్ల్యూడబ్ల్యూసీ రాష్ట్ర ఇంచార్జి రాజు గౌడ్

మామడ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ బాధితులకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఎప్పుడు అండగా ఉంటామని టీజీడబ్ల్యూడబ్ల్యూసీ రాష్ట్ర ఇంచార్జి రాజుగౌడ్ అన్నారు. మండలంలోని దిమ్మదుర్తి గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ కొన్నేళ్లుగా దుబాయ్ దేశంలోని ఓ కంపెనీలో హెల్పర్‌గా పని చేశాడు. కొన్ని రోజులు కంపెనీకి సెలవులు పెట్టి స్వగ్రామానికి రావడం జరిగిందని, మే నెలలో నిర్మల్ నుంచి తన గ్రామానికి బైక్‌పై తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కారు బైక్ ఢీకొని ప్రవీణ్ గౌడ్ అక్కడికక్కడే మరణించాడు. దీంతో వారి కుటుంబానికి అండగా నిలబడాలన్న సంకల్పంతో ఆయన పని చేసిన కంపెనీ నుంచి వచ్చే పారితోషికం కోసం సంబంధిత ధ్రువపత్రాలను కంపెనీ మేనేజ్మెంట్‌కు అందజేశామన్నారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం కంపెనీ నుంచి మంజూరైన రూ. 1,08,925లను ప్రవీణ్ గౌడ్ తల్లి లక్ష్మికి అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు సుదర్శన్, హసన్, ఎల్లయ్య, తిరుపతి, గౌడ సంఘ సభ్యులు సురేందర్ గౌడ్, శ్రీనివాస్, రత్న గౌడ్, నవీన్ గౌడ్, సుధాకర్ గౌడ్, మహేందర్ గౌడ్, మహేష్ గౌడ్, మహేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా ఉంటాం

● టీజీడబ్ల్యూడబ్ల్యూసీ రాష్ట్ర ఇంచార్జి రాజు గౌడ్

మామడ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ బాధితులకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఎప్పుడు అండగా ఉంటామని టీజీడబ్ల్యూడబ్ల్యూసీ రాష్ట్ర ఇంచార్జి రాజుగౌడ్ అన్నారు. మండలంలోని దిమ్మదుర్తి గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా దుబాయ్ దేశంలోని ఓ కంపెనీలో హెల్పర్‌గా పని చేశాడు. కొన్ని రోజులు కంపెనీకి సెలవులు పెట్టి స్వగ్రామానికి రావడం జరిగిందని, మే నెలలో నిర్మల్ నుంచి తన గ్రామానికి బైక్‌పై తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కారు బైక్ ఢీకొని ప్రవీణ్ గౌడ్ అక్కడికక్కడే మరణించాడు. దీంతో వారి కుటుంబానికి అండగా నిలబడాలన్న సంకల్పంతో ఆయన పని చేసిన కంపెనీ నుంచి వచ్చే పారితోషికం కోసం సంబంధిత ధ్రువపత్రాలను కంపెనీ మేనేజ్మెంట్‌కు అందజేయడం జరిగిందన్నారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం కంపెనీ నుంచి మంజూరైన రూ. 1,08,925లను ప్రవీణ్ గౌడ్ తల్లి లక్ష్మికి అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు సుదర్శన్, హసన్, ఎల్లయ్య, తిరుపతి, గౌడ సంఘ సభ్యులు సురేందర్ గౌడ్, శ్రీనివాస్, రత్న గౌడ్, నవీన్ గౌడ్, సుధాకర్ గౌడ్, మహేందర్ గౌడ్, మహేష్ గౌడ్, మహేందర్, నరేష్, పాల్గొన్నారు.


ఉట్నూర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కల్లూరు- కుంటాల రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉమ్మడి జిల్లాలో రోడ్డెక్కిన బీఆర్‌ఎస్ నాయకులు

● రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ● బీఆర్‌ఎస్ నాయకుల ఆందోళన

రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలులో సర్కారు విఫలం అయిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు రోడ్డెక్కారు.. రైతు భరోసా చెల్లించాలని ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామంలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు రుణమాఫీని పూర్తి స్థాయిలో వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని భారత రాష్ట్ర సమితి నాయకులు భరత్‌చౌహాన్ విమర్శించారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలులో సర్కారు విఫలం అయిందన్నారు. రైతు కు రుణమాఫీని వెంటనే పూర్తి స్థాయిలో వర్తింప చేయాలని, రైతు భరోసా కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రం చేస్తామని రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసీపీ సలీముద్దీన్ తదితరులున్నారు.


రాస్తారోకోలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు డోంగ్రే మారుతి పటేల్

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

రైతు భరోసా నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కుంటాల రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలో ఎకరానికి రూ.7500 రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మండల బీఆర్‌ఎస్ కన్వీనర్ పడకంటి దత్తు డిమాండ్ చేశారు. దిలావర్‌పూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. దస్తురాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా చేశారు. నేరడిగొండ ప్రభుత్వ తీరుపై రైతులు భగ్గుమన్నారు. మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు రాస్తారోకో నిర్వహించారు. దేవుళ్ల మీద ఒట్టేసి రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలమడుగు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతు ఖాతాల్లోకి రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి 15 వేలురైతు బంధు డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరింత ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులందరికి రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి. ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ జనార్ధన్ రాథోడ్ డిమాండ్ చేశారు. నార్నూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయ లేద న్నారు. ప్రభుత్వం రైతుబంధును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు కుబీర్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరాస్త వద్ద బైఠాయించారు. దేవుళ్లంటూ రైతులను మోసం చేసిందే కాకుండా దేవుళ్ళను కూడా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంకే దక్కుతుందని భీంపూర్ తాజా మాజీ ఎంపీపీ కుడిమేత రత్న ప్రభ సంతోష్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని బోథ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఆదివారం పార్టీ ఆదేశానుసారం రైతుల తరఫున ఆ పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. వానాకాలానికి సంబంధించిన రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లో వేయకుండానే రైతులకు ఎగనామం పెట్టివిధంగా ఆ శాఖ మంత్రి మాట్లాడంతో నిరసనగ బజార్‌హత్నూర్ మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు మం డల కేంద్రంలోని రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు.

- న్యూస్ నెట్‌వర్క్ - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా


భీంపూర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు


కుభీర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బైఠాయించిన బీఆర్‌ఎస్ నాయకులు

కుమరం భీమ్ పోరాట పటిమ మరువలేనిది

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
● ఖానాపూర్‌లో ఘనంగా భీమ్ 84వ వర్ధంతి సభ


ఖానాపూర్‌లో కుమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు


ఖానాపూర్‌లో ఎమ్మెల్యే బొజ్జుకు స్వాగతం పలుకుతున్న ఆదివాసి సంఘాల నాయకులు

ఖానాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): జల్, జంగల్, జమీన్ కోసం కుమరం భీమ్ సాగించిన పోరాట పటిమ మరువలేనిదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కొనియాడారు. ఆదివారం ఖానాపూర్ పట్టణ శివారులోని కుమరం భీమ్ చౌరస్తాలో ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ 84వ వర్ధంతి సభకు ఎమ్మెల్యే బొజ్జు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమరం భీమ్ విగ్ర హం ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీకి కుమరం భీమ్ కాలనీగా నామకరణం చేసేలా మున్సిపల్‌లో తీర్మానం చేయాలని పాలకవర్గానికి ఎమ్మెల్యే సూచించారు. ప్రాంతంలో నూతన కుమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో వారి సాంప్రదాయాల ప్రకారం కొమురం భీమ్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కుమరం భీమ్ వర్ధంతి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ... విప్లవ వీరుడు భీమ్ ఆదివాసీలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిగా ఆదివాసీల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, పీఏసీఎస్ ఛైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కావలి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కదార్ల గంగ నర్సయ్య, కౌన్సిలర్ కిషోర్ నాయక్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, జిల్లా నాయకులు మడిగెల గంగాధర్, పరిమి సురేష్, జంగిలి శంకర్, సార్ల నర్సయ్య, బొడ్డు గంగన్న, అమానుల్లా ఖాన్, ఆదివాసి సంఘాల నాయకులు అంకుశరావు పటేల్, ఎం. తిరుపతి, ఆనంద్ రావు, ఎం.లింగు, మాధవ్, ఆత్రం రాజేశ్వర్, సీడం మారుతి, రాజేందర్, సుంగు పటేల్, టేకం భీమ్ రావు, తదితరులున్నారు.

బాసరలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు


బాసర ఆలయంలో కుటుంబ సభ్యులతో కలెక్టర్ అభిలాష అభినవ్

బాసర, అక్టోబర్, 20 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారిని ఆదివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ అధికారులు, పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ పండితులు ఆశీర్వదించారు.

వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించండి

బోథ్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను దక్కించుకున్నపద్మశాలి కులస్తులను సంఘం సభ్యులు ఆదివారం సన్మానించారు. మండల కేంద్రంకు చెందిన పుష్కల గంగాధర్ సభని కిషోర్ చంద్రకాంత్, రాజశ్రీ, లక్ష్మీమూలను సన్మానించగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన జక్కుల నారాయణ, పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని సక్రమంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతలు గావించాలన్నారు.

మంత్రగాళ్లు అంటూ హత్యలకు పాల్పడొద్దు

నిర్మల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సమాజంలోని పలు కుటుంబాలకు ఆర్థిక, కుటుంబ సమస్యలు ఎదురైనప్పుడు మంత్రగాళ్లు కారణమని ముద్రవేస్తూ అమాయక ప్రజలను హత్య చేయడం తగదని జన విజ్ఞాన వేదిక అభిప్రాయపడింది. ఆదివారం టీఎన్జీవో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవల జగిత్యాల జిల్లాలో మంత్రగాళ్లను చంపుతామంటూ వెలసిన వాల్ పోస్టర్లను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గజపల్లి నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు అనంత విశ్వేశ్వర్ రావు, అంబకంటి ముత్తన్న, అంకం గంగాధర్, ముత్తన్న పాల్గొన్నారు.

స్వయంభూ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న విఠల్ రెడ్డి

భైంసా రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో స్వయంభుగా వెలసిన దుర్గామాత అమ్మవారిని ముథోల్ మాజీ శాసన సభ్యులు జి. విఠల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం నుండి ప్రస్తుతానికి ప్లాట్ ఫామ్ కోసం సుమారు లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీని, పెద్ద హనుమాన్ విగ్రహం దగ్గర ప్రహరీ నిర్మాణం కోసం లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీ లను ఆలయ కమిటీ వారికి, గ్రామస్తులకు అందజేయడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇంకా మరికొన్ని నిధులు దేవాలయం అభివృద్ధి కోసం అమ్మవారు తలుచుకుంటే ఇంకా మంజూరు తప్పక అవుతుందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇంచార్జి పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రామ్ కుమార్, ముత్యం రెడ్డి, జి. శ్రీనివాస్, లింగా రెడ్డి, జి. రాజు, దత్తుపటేల్, డాక్టర్ సాయి కుమార్, మహేష్ ఉన్నారు.

వర్షంతో తడిసిన పత్తి, సోయాబీన్ పంటలు

బోథ్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆదివారం కురిసిన వర్షానికి రైతన్న తీవ్రంగా నష్టపోయారు. చేతికి వచ్చిన సోయాబీన్ పంట కుప్పలుగా వేసి వేయడంతో వర్షంతో తడిసిపోయింది. కొన్ని గ్రామాల్లో రైతులు ఇప్పుడిప్పుడే సోయాబీన్ పంటను ఆరబెడుతున్నారు. అయితే ఆకస్మికంగా కురిసిన వర్షంతో చేతికి పంట తడిసి ముద్దయింది. ఫలితంగా పంట కొనుగోలు విషయంలో షై చర్ పేరుతో కొర్రీలు పెట్టే ఆస్కారం ఉందని రైతులు వాపోతున్నారు. మరో వైపు చేతికందిన పత్తి పంట వర్షంతో పాటు ఈదురు గాలుల వల్ల తడిసి నేలపై రాలుతున్నది. దీంతో రైతుకు నష్టం సంబంధించిన ఆస్కారం ఉందని వాపోతున్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు బొర్రన్న ప్రభుత్వాన్ని కోరారు. ఏదేమైనా ఆకస్మికంగా కురిసిన వర్షం రైతు జీవితాల్లో చీకటిమయం చేస్తుందని పరిశీలకులు అంటున్నారు.


రుయ్యాడిలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న రైతులు

రైతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

తలమడుగు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయాడి గ్రామంలో ఆదివారం రైతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సహకారంతో తెలంగాణ రైతులకు శుభ వార్త చెప్పిందన్నారు. సోయాబీన్ పంట ఎకరానికి ఆరు క్వింటాళ్ళ నుంచి 10 క్వింటాళ్ళ వరకు పెంచి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయం సందర్భంగా రుయ్యాడి గ్రామ పంచాయితీ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు లోక ప్రవీణ్‌రెడ్డి, గోక రామ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గణపతిరెడ్డి, గాజుల సాంబశివరావు, ఉడుగు రాకేష్, బిట్ల చిన్న గంగన్న, భైండ్ల సుభాష్, గోనెల గంగన్న, మిట్టయ్య, మహేందర్, మేస్త్రీ గంగారెడ్డి, సుదర్శన్, గంగన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మాల సంక్షేమ సంఘం నూత నంగా ఎన్నికైన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో తమ ప్యానల్‌ను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ఎల్లవేళలా అందుబాటులో ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏర సుధీర్, సంయుక్త కార్యదర్శి ముల్కల రాజేశ్వర్, గౌరవాధ్యక్షులు మేకల మల్లన్న, వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న, అడ్ హక్ కమిటీ ఛైర్మన్ సింగిరి అశోక్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ జిల్లా అధ్యక్షులు మెట్టు ప్రహ్లాద్, జిల్లా మాజీ అధ్యక్షులు సూరం భగవాండ్లు, మాజీ ప్రధాన కార్యదర్శి దాసరి బాబన్న, జిల్లా ఉపాధ్యక్షు రాలు స్వరూపా రాణి, డి.లక్ష్మి, మొట్టె కిరణ్, కొప్పుల దేవన్న, షైల లచ్చన్న, నల్ల రాజేశ్వర్, నల్ల రాజేశ్వర్, ముచ్చ రఘు, పాశం రాఘవేంద్ర, రాళ్ల బండి శంకర్ అయిత పోచ్చన్న, చిలుక పొచ్చన్న, నేతుల గంగన్న, మల్లెల అశోక్, మలపతి, జగదీష్, అర్జున్, తొగరి పాల్గొన్నారు.

మూసుకుపోతున్న రోడ్డును పట్టించుకోరా

భోథ్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కనే ఉన్న సీసీ రోడ్డుపైన దుకాణాలు విచ్చల విడిగా వెళుతున్నాయి. హోటల్ వారికి కేటాయించిన స్థలం అనే కాకుండా రోడ్డు ఆక్రమించుకుని రేకుల షెడ్డు వేశారు. మరోవైపు చిన్న దుకాణాలను ఏర్పాటు చేశారు. 30 ఫీట్ల వెడల్పులో ఉండాల్సిన రోడ్డు కేవలం 15 ఫీట్లకు చేరుకుంది. అంటే 15 ఫీట్ల రోడ్డును వ్యాపార వర్గాల వారు దర్జాగా ఆక్రమించుకుని వ్యా పారాలు చేస్తున్నారు. పంచాయతీ అధికారులు కనులుండి కనిపించడం లేదా అన్న విమర్శలు వస్తున్నాయి. పట్టణం మొత్తం మీద ఆక్రమణలు పెరిగిపోతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు ఇకనైనా ఆక్రమాలను తొలగించాల్సిన అవసరం ఉంది.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

భోథ్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పద్మశాలీలు ఆదివారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బిట్లింగ్ నర్సయ్య, అధ్యక్షులుగా సిరిపురం చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా భైరి రవి, కోశాదికారిగా నరేష్, అడుగు ప్రసాద్, ఉపాధ్యక్షులు తడక పోశెట్టి, గంగుల రవి, దాసరి గంగయ్య, సంయుక్త కార్యదర్శి కె.ప్రసాద్, నరేందర్, దోసాయి, కె.ఆనంద్‌ను ఎన్నుకున్నారు.

ట్రిపుల్ ఐటీని గాడిలో పెట్టండి

● నూతన వీసీ గోవర్ధన్‌కు టీజేఎస్ వినతి

బాసర, అక్టోబర్, 20 : (ఆంధ్రజ్యోతి) : గత పదేళ్లలో ధ్వంసమైన బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో పరిపాలనను గాడిలో పెట్టాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ట్రిపుల్ ఐటీ నూతన వీసీ గోవర్ధన్‌ను కలిసి విన్నవించారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదివే ట్రిపుల్ ఐటీకి మీలాంటి విద్యావంతులు వీసీగా రావడం అభినందనీయమని అన్నారు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్న క్యాంపస్ గత బీఆర్‌ఎస్ పాలనలో నిర్లక్షానికి గురైందని వివరించారు. క్యాంపస్ ప్రక్షాలన చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేతలు సూర్నగంటి రంజిత్ కుమార్, ప్రవీణ్ రావు, నరహరి గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నరు.

పెంబిలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ జయంతి వేడుకలు


రాథోడ్ రమేష్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

పెంబి, అక్టోబరు 20 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ చేసిన సేవలు మరువలేనివని బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాథోడ్ రమేష్ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సల్ల రామేశ్వర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, కృష్ణారెడ్డి, బాపురావు, నరేష్, కొండ్ర శ్రీకాంత్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాథోడ్ రమేష్ జయంతి

ఇంద్రవెల్లి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): దివంగత నేత, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు అరెల్లి రాజలింగు ఆధ్వర్యంలో రాథోడ్ రమేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ రాధిక, ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీంరావు, నాయకులు మోరే దిలీప్, దేవపూజ్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): శాస్త్రినగర్ దక్షిణ భాగం ఆంజనేయ ఆలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా ఆర్. నర్సాగౌడ్, అధ్యక్షుడిగా జి. సుదర్శన్, జనరల్ సెక్రటరీగా ఎస్. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నాగుల శ్రీనివాస్, చిలువేరి గంగాధర్, కోశాధికారిగా బి.సంతోష్, లింగారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎం. దేవేందర్ గౌడ్, కే.సంతోష్ రెడ్డి ఎన్నికయ్యారు.

అల్లంపల్లి అమరులు..

1987లో అడవుల్లో నక్సల్స్ మెరుపుదాడి

- దాడిలో అక్కడికక్కడే తొమ్మిది మంది పోలీసుల మృతి
- నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- ప్రశాంతంగా మారిన ఖానాపూర్
- జిల్లా కేంద్రంలో ఘననివాళికి ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఖానాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : దారి వెంట దట్టమైన అడవులు... ప్రకృతి అందాలను కలగలుపుకుని ప్రశాంత నిలయంగా దర్శనమిచ్చే ఖానాపూర్ ప్రాంతపు వాసుల మదిలో కొన్ని ఘటనలు వెంటాడుతున్నాయి. 37 ఏళ్ల క్రితం అప్పట్లో తాలూకాగా వెలుగొందిన ఖానాపూర్ ప్రాంతంలోని అల్లంపల్లి అడవుల్లో జరిగిన బాంబు బ్లాస్టింగ్ నేటికీ ఈ ప్రాంత ప్రజలతో పాటు నాటి దాడిలో అమరులైన పోలీసు కుటుంబాలకు గుర్తుకువస్తాయి. 1987 ఆగస్టు 18వ తేదీన జరిగిన ఈ బాంబు దాడిలో 9 మంది పోలీసులు అమరులవగా ఆ తర్వాత జరిగిన పలు ఘటనల్లో మరో 10 మంది పోలీసులు నక్సలైట్ల తూటాల ధాటికి అసువులు బాశారు. దట్టమైన అడవులను కలిగి ఉండి చత్తీస్‌గడ్ ప్రాంత అడవులను ఆనుకొని ఉండే ఆదిలాబాద్ అడవులు అప్పట్లో నక్సలైట్లకు తలదాచుకునే ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. ఈ క్రమంలోనే పోలీసులు అడవుల్లో తలదాచుకునే నక్సలైట్ల స్థావరాలను తెలుసుకునేందుకు కూంబింగ్‌లు నిర్వహించేవారు. ఇదే సమయంలో నక్సలైట్లు తమ అస్త్రాలను ప్రయోగించి మట్టుబెట్టేవారు. ఇలా విధి నిర్వహణలో 19 మంది పోలీసులతో పాటు ఓ ప్రైవేట్ డ్రైవర్ సైతం ప్రాణాలు కోల్పోయారన్నది చరిత్ర చెబుతున్న సాక్ష్యం. పోలీసుల జ్ఞాపకార్థం ఖానాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో అమరవీరుల స్థూపాన్ని సైతం నిర్మించుకొని ఈ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఖానాపూర్‌తో పాటు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులను అర్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. ఖానాపూర్ తాలూకాగా ఉన్న రోజుల్లో 1987 సమయంలో ఇప్పటి పెంబి, కడెం, దస్తురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కొనసాగేవి. దీంతో అల్లంపల్లి అడవుల్లో కూంబింగ్ నిర్వహించేందుకు పది మంది పోలీసులు ఖానాపూర్ నుంచి బయలుదేరి అల్లంపల్లి అడవుల్లో సంచరిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు అద్దాల తిమ్మాపూర్ వద్దకు చేరుకునేసరికి ఒక్కసారిగా ఆ ప్రాంతంలో సంచరిస్తున్న రమేష్ దళం పోలీసులపై దాడి చేసింది. అడవి అంతా తిరిగి అలసిపోయి ఉన్న కూంబింగ్ చేస్తున్న పోలీసులు కనీసం నక్సల్స్‌పై ఎదురుదాడి కూడా చేయలేక వారి తూటాలకు బలికావాల్సి వచ్చింది. ఈ హృదయ విదారకమైన ఘటనలో 9 మంది పోలీసులు అక్కడికక్కడే మృతి చెందగా శ్రీనివాస్ అనే కానిస్టేబుల్ బతికి బయటపడ్డాడు.

నాడు ఖానాపూర్ ప్రాంతంలో నక్సల్స్ వరుస దాడులు...

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడవులను కేంద్రంగా చేసుకొని నక్సల్స్ సాగించే కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులపై నక్సల్స్ చేసిన దాడుల్లో ఒక్క ఖానాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనే 19 మంది పోలీసులు బలయ్యారు. 1987 ఆగస్టు 18న అల్లంపల్లి అటవీ ప్రాంతంలో నక్సల్స్ జరిపిన దాడిలో 9 మంది పోలీసులు మృతిచెందారు. 1989లో రాజురా గ్రామంలో నక్సలైట్లు కరువు దోపిడీ చేశారనే ఘటనపై విచారణ కోసం ప్రత్యేక జీపులో వెళ్లిన పోలీసులపై సింగాపూర్ అటవీ ప్రాంతంలో రమేష్ దళం రహదారి మధ్యలో బాంబులు పెట్టి జీపును పేల్చేసింది. ఈ ఘటనలో ఏడుగురు పోలీసులు చనిపోగా ఒక కానిస్టేబుల్ తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నాడు. 1999లో కడెంలో నిర్వహించిన ఇరిగేషన్ బోర్డు డెవలప్‌మెంట్ సమావేశానికి బందోబస్తు కోసం వెళ్లి తిరిగి వస్తున్న ఖానాపూర్ పోలీసులపై భాస్కర్ నేతృత్వంలోని సింగపూర్ దళం తర్లపాడ్ వద్ద రోడ్డు మధ్యలో టిఫిన్ బాక్సుల్లో బాంబు పెట్టి దాడికి పాల్పడి జీపును పేల్చేశారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులతో పాటు ఒక ప్రైవేట్ జీపు డ్రైవర్ మృతి చెందారు. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. 1984-85లో ప్రస్తుత పెంబి మండలంలోని ఎంగ్లాపూర్ గిరిజన గూడెం వద్ద రెండు ఫారెస్ట్ లారీలను, గిరిజన గుడిసెలను కాల్చివేశారు. 1986లో నక్సలైట్లు షెట్‌పల్లి వద్ద ఎఫ్ఆర్‌వో జీవన్ రెడ్డి, ప్రైవేట్ కాంట్రాక్టర్ చిన్న గౌడ్‌ను కాల్చిచంపారు. 1988 అక్టోబరు 3న గిరిజనుల కోసం వారిని వెంట వేసుకొని వచ్చి పెంబి గ్రామంలో కరువు దోపిడీని చేశారు. ఇదే సమయంలో బ్యాంకు ఫైల్స్‌ని కాల్చివేశారు. 1996 ఏప్రిల్ 2వ తేదీ అప్పటి ఎస్సై బాలు జాదవ్‌ను హతమార్చేందుకు సింగపూర్ దళ కమాండర్ సురేందర్ కాల్పులు జరపగా ఎస్సై చాకచక్యంగా తప్పించుకున్నారు. 1999 మే 26న పెంబిలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని పేల్చేశారు. ఇప్పటికీ ఆ పోలీస్ స్టేషన్ భవన శిథిలాలు రోడ్డు పక్కన అటుగా వెళ్లే వారికి నాటి ఘటనకు నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తూనే ఉన్నాయి.

అమరులైన పోలీసులు...

ఖానాపూర్ ప్రాంతంలో నాడు నక్సల్స్ జరిపిన దాడుల్లో 19 మంది పోలీసులతో పాటు ఓ ప్రైవేట్ డ్రైవర్ మృతిచెందినట్లు అధికారులు చెబుతున్నారు. 1987 ఆగస్టు 18న అల్లంపల్లి ఘటనలో ఎస్సైలు పి. వెంకటరాం నర్సయ్య, కే.రాజన్న, హెడ్ కానిస్టేబుల్ గఫార్, కానిస్టేబుళ్లు జావేద్, రఘునాథ్, సత్యనారాయణ, విఠల్, జగన్నాధరావు, అశోక్ గౌడ్, ముకుందరావులు మృతి చెందగా 1989 ఫిబ్రవరి 1న రాజురాలో జీపు పేల్చివేసిన ఘటనలో ఎస్సై ఖాదర్‌హుల్ హక్, హెడ్ కానిస్టేబుళ్లు హైదర్, బాపురావు, జలీల్, కానిస్టేబుళ్లు భోజారాం, వేణుగోపాల్, మోహన్ దాస్‌లు మృతి చెందారు. 1999 డిసెంబరు 5న తర్లపాడ్ వద్ద జరిగిన బాంబు బ్లాస్టింగ్‌లో ఎస్సై సింగం మల్లేష్, కానిస్టేబుల్ పున్నం చంద్‌లు ప్రాణాలు వదిలారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్...

వరస ఘటనలతో రాష్ట్రాన్ని తనవైపు తిప్పిన ఖానాపూర్ ప్రాంతం ఒక దశలో నిరంతర అలజడితో అశాంతి వలయంగా ఉండేదని నాటి నెత్తుటి మరకలను మరవని వారు అభిప్రాయపడుతున్నారు. కానీ వరుసగా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో మమేకమై సాగించిన ఆయా కార్యక్రమాలతో పరిస్థితిలో క్రమేపి మార్పు వచ్చింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే విధానంతో ప్రజలకు పోలీ సులకు మధ్య ఉన్న అంతరాలు తగ్గిపోయి సామాన్యుడు సైతం నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తన సమస్యలు చెప్పుకునే పరిస్థితి నేడు ఆవిష్కృతమైంది. నేటి ఈ ప్రశాంత వాతావరణానికి జిల్లాలో విధులు నిర్వహించిన ఎందరో మంది పోలీసు అధికారుల శ్రమ ఉందనడం లో అతిశయోక్తి లేదు.

నిరంతరం ప్రజలతో మమేకం

- సైదారావు, సీఐ, ఖానాపూర్



ప్రజలకు, పోలీసులకు మధ్య ఎటువంటి అవాంతరాలు లేకుండా నిరంతరం ప్రజలతో మమేకమైపని చేస్తున్నాం. గతంలో జరిగిన ఘటనలు చాలా దురదృష్టకరం. ప్రస్తుతం ఖానాపూర్ ప్రాంతంలో అటువంటి పరిస్థితులు లేవు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిం చేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.



చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు (ఫైల్)



ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)



పోలీసు అమరవీరుల స్మారక స్థూపం

ఊరంతా పండుగ

- అందరూ కలిసి దుర్గా నవరాత్రులు, మొహరం పండుగల నిర్వహణ
- ఒకరికొకరు సాయం

ఆదర్శం

భీంపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామం ఐక్యత, మత సామరస్యతలకు ఆదర్శంగా నిలుస్తుంది. మొత్తం ఐదు వేల జనాభా ఉన్న ఈ గ్రామంలో 140 ముస్లీం కుటుంబాలు ఉన్నాయి. అలాగే 120 ముదిరాజ్, 110 కురుమ, 45 మత్స్యకారుల కుటుంబాలు, 150 దళిత కుటుంబాలు ఉన్నాయి.

● ప్రతి పండుగ వేడుకగా....

ఇక్కడ అన్ని కులాలు, హిందూ ముస్లీం పండుగలు వేడుకగా నిర్వహిస్తారు. ప్రతి ఏడాది దుర్గానవరాత్రులు వైభవవంగా జరుగుతాయి. దేవికి ముస్లీం సహోదరులు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కూడా ఘనంగా జరుగుతాయి. మహాఅన్నదానం కోసం ముస్లీం సహోదరులు వంటలు చేస్తారు. అలాగే పొలాల, దసరా, దీపావళి, ఉగాది తదితర పండుగల్లో ముస్లీం సహోదరులు పాల్గొంటారు.

● 24 ఏళ్ళుగా దుర్గానవరాత్రులు

పిప్పల్‌కోటి గ్రామంలో ఓం శాంతి దుర్గ మండల్ 24 ఏళ్ళుగా సంప్రదాయబద్ధంగా దుర్గా నవరాత్రులు నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో ముస్లీం కుటుంబాలు కూడా భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

● దుర్గా నవరాత్రుల కోసం కమిటీ

ఈ కమిటీలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సంతోష్, షేక్ సాధిక్‌లు ఉంటూ భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తున్నారు. ప్రారంభంలో 20 మందితో ప్రారంభం అయిన ఈ కమిటీలో ఇప్పుడు 200 మంది వరకు సభ్యులున్నారు. కాగా నవరాత్రులలో అన్నదానం సహా ఇతర ఏర్పాట్లను మాజీ ఎంపీపీ గడ్డం లస్మన్న నిర్వహిస్తున్నారు. సామరాస్యతకు మారు పేరుగా ఉన్న ఈ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచింది.

● ఐక్యతతోనే అభివృద్ధి

గడ్డం సంతోష్, ఓం శాంతి దుర్గ మండల్ అధ్యక్షుడు పిప్పల్‌కోటి



మా గ్రామంలో తరాల నుంచి అందరం ఐక్యతగా ఉంటున్నాం. ఇక్కడ అన్ని పండుగలు కలిసి మెలిసి చేసుకుంటాం. మొహరం వేడుకల్లో కూడా అందరూ పాల్గొంటారు. బోర్లాకుంట జాతరలో ఎక్కువగా హిందూ కుటుంబాలు పాల్గొంటాయి. ఐక్యత ఉంటేనే గ్రామంలో అభివృద్ధి సాధ్యం అవతుంది.

ప్రతి సంవత్సరం వంటలు చేస్తాం

● షేక్ ఖాసీం, పిప్పల్‌కోటి వాసి



మా గ్రామంలో 24 ఏళ్ళుగా దుర్గా నవరాత్రులలో ముస్లీం కుటుంబాలు కూడా పాల్గొంటున్నాయి. దేవి నవరాత్రులలో అన్నదానం పెద్దగా జరుగుతుంది. దీని కోసం మేము వంటలలో ఆచారంగా పాల్గొంటాం. ఎలాంటి గొడవలు జరుగవు. ఈ తరం యువకులు కూడా ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు.



వంటలు చేస్తున్న ముస్లీం సహోదరులు (ఫైల్)



మాజీ ఎంపీ సోయం బాపూరావు, పాయల్ శంకర్‌లు సాధిక్‌ని సన్మానిస్తున్న దృశ్యం (ఫైల్)

అకాల వర్షం.. అపార నష్టం

- తడిసిన ముద్దయిన ధాన్యం
- తగ్గుతున్న దిగుబడి.. తప్పని తిప్పలు
- ఆందోళనలో రైతన్న - ఆదుకోవాలని వినతి
- సోయా పంటకు భారీ నష్టం



తడిసిపోయిన సోయా దిగుబడులను చూపుతున్న రైతులు

ముథోల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం కష్టపడిన రైతులు అకాలంగా కురిసిన వర్షం వల్ల ఆగమాగమయ్యారు. సోయా, మొక్కజొన్న అధిక శాతం రైతులు కోసి కల్లాల్లో ఆరబెట్టగా మరికొందరు కోసేందుకు సిద్ధమయ్యారు. కోతకు వచ్చిన వరి పంట కోతకు వచ్చే దశలో ఉంది. మరికొంత మంది రైతులు వరి పంట కోసి ఆరబెట్టారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతన్న ఆశలు ఆవిరయ్యాయి. మండల కేంద్ర మైన ముథోల్‌తో పాటు మండలంలోని చించాల, ఆష్ట, బోరిగాం, ఎడ్‌బిడ్, వెంకటాపూర్, తరోడా, తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మం డలంలో కురిసిన అకాల వర్షం వల్ల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆరబెట్టిన దిగుబడులు తడిసి ముద్దయ్యాయి. మరికొందరి దిగుబడులు కొట్టుకపోయాయి. కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. దీంతో రైతులు తీవ్రఆందోళన చెందారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లఎదుట నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అకాల వర్షం వల్ల తడిసిన దిగుబడులను ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

80 క్వింటాళ్ల సోయా తడిసిపోయింది....

● ఒరగంటి సాయిలు, రైతు, చించాల

రాత్రి కురిసిన అకాల వర్షానికి నా 80 క్వింటాళ్ల సోయా దిగుబడులు కల్లాల్లో తడిసి ముద్దయ్యాయి. నాలుగు క్వింటాళ్ల వరి వర్షం నీటికి కొట్టు కుపోయాయి. ప్రభుత్వం తడిసిన దిగుబడులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

కుంటాల : ఒక పక్క ప్రకృతి వైపరీత్యాలు, మరోపక్క చీడపీడల బెడద, మరోపక్క అటవీ జంతువుల బెడద వీట న్నింటిని గట్టెక్కిన రైతులకు గత కొంత కాలంగా అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం మొక్కజొన్న, సోయా కోసి ఆరబెట్టిన రైతులకు అకాల వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు కురుస్తోందో తెలియని పరిస్థితి నెలకొంది. మరోపక్క రైతు ధాన్యం విక్రయిం చాలంటే తేమ శాతం రావాలి, తేమ శాతం రావాలంటే ఎండలు మండాలి కాని అకాల వర్షాల మూలంగా రైతులు కల్లాల్లో పంటలను ఆరబెట్టుకోలేని పరిస్థితి నెలకొంది.

భైంసారూరల్ : మండలంలోని కామోల్, ఇలేగాం, వాలేగాం, కోతుల్‌గాం గ్రామాల్లో అకాల వర్షంతో తడిసిపోయిన సోయా ధాన్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... అకాల వర్షంతో తడిసిన సోయా ధాన్యాన్ని ప్రభుత్వం సరైన మద్దతు ధర ప్రకటించి తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతులు కష్టపడి పండించిన పంటలు నీటిపాలు అవడంతో కన్నీరు మున్నీరుగా అవుతున్నారు. ఆరబెట్టిన సోయా ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.



కుంటాలలో సోయా కుప్పలపై వేసిన టార్పలిన్‌లు



అకాల వర్షానికి తడిసిన సోయా ధాన్యం

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 22.7



నిర్మల్
జిల్లా వార్తలు

సోమవారం 21 అక్టోబరు 2024



● బాసర ఆర్జీయూకేటీ క్యాంపస్



● నూతన వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ గోవర్ధన్

కొత్త వీసీకి.. సవాళ్లెన్నో?!

- జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో సమస్యల తాండవం
- వర్సిటీలో అన్ని విభాగాల్లోనూ అధ్వాన పరిస్థితి
- వేధిస్తున్న అధ్యాపకుల కొరత
- వసతి గృహాల్లోని మౌలిక వసతుల కరువు
- గత రెండేళ్ల నుంచి అందని యూనిఫామ్స్, హాస్టల్ సామగ్రి
- మరో వైపు నిధుల సమస్య
- క్యాంపస్‌లో పాతుకపోయిన కాంట్రాక్టర్ల వ్యవస్థ
- ఆర్జీయూకేటీ నూతన వైస్ ఛాన్సలర్‌గా ప్రొ.గోవర్ధన్

బాసర, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): నిత్యం వివాదాలతో వార్తల్లో కెక్కే బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీకి మంచి రోజులొచ్చాయి!! జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గోవర్ధన్‌ను ప్రభుత్వం వైస్ చాన్సలర్‌గా ఇటీవల నియమించింది. అనేక హోదాల్లో పనిచేసిన ఆయనకు యూనివర్సిటీల పనితీరుపై పట్టు ఉండడమే గాకుండా.. నిజాయితీ గల వ్యక్తిగా పేరుంది. గత పదేళ్ల నుంచి హైదరాబాద్ అధికారులు ఇన్‌చార్జీగా ఉండడంతో పరిపాలన లోపించి అనేక సమస్యలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం గోవర్ధన్‌కు సైతం ఇన్‌చార్జీ బాధ్యతలు అయినప్పటికీ.. మరే ఇతర బాధ్యతలు లేవు. స్థానికంగా ఉండి గాడితప్పిన యూనివర్సిటీని చక్కదిద్దే అవకాశం ఉంది. ప్రస్తుతం యూనివర్సిటీలో అన్ని విభాగాల్లోనూ అధ్వాన పరిస్థితి నెలకొంది. ప్రక్షాలన చేస్తే తప్ప ఎంతో ప్రతిష్ట గల ట్రిపుల్ ఐటీకి పూర్వవైభవం సంతరించుకునే పరిస్థితులు లేవు. అనేక రకాల ఇబ్బందులతో కొట్టుమిట్లాడుతున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు, ఉద్యోగులకు గోవర్ధన్ రూపంలో ఆశలు చిగురించాయంటున్నారు.

అస్తవ్యస్తంగా అకాడమిక్

ట్రిపుల్ ఐటీలో ప్రధాన సమస్యల్లో ఇదీ ఒకటి. మొత్తం యూనివర్సిటీలో 17 మంది రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు మాత్రమే ఉన్నారు. మిగితా సుమారు 150 మంది కాంట్రాక్టు, గెస్ట్ ప్యాకల్టీగా పని చేస్తున్నారు. గత పదేళ్ల నుంచి రెగ్యులర్ ప్రొఫెసర్ లను నియమించాలనే ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. ఉద్యోగ భద్రత లేని కారణంగా చాలా మంది ప్రతిభావంతులు ప్రత్యామ్నాయ అవకాశాల కోసం వేచి చూస్తున్నారు. ఇటీవలే జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా 30 మంది ఎంపికై యూనివర్సిటీ నుంచి వెళ్లిపోయారు. ప్రతీ సంవత్సరం ఇలాంటి పరిస్థితి ఉంది. యూనివర్సిటీ ఏర్పాటైన నాటినుంచి పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులు అవకాశాలు రాగానే వెళ్లిపోతున్నారు. ఫలితంగా విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం ఏర్పడుతోంది. గత రెండు, మూడేళ్ల నుంచి విద్యార్థుల అనుత్తీర్ణత శాతం పెరిగిపోతోంది. ఇందుకు అకాడ మిక్ సెక్షన్‌లో అస్తవ్యస్త పరిస్థితులే కారణమని తెలుస్తుంది. సమయానికి సిలబస్ పూర్తి చేయక లేదంటే హడావుడిగా సిలబస్‌ను పూర్తి చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శలున్నాయి. చాలామంది విద్యార్థులకు అధ్యాపకులు చెప్పే పాఠాలు అర్థం కావడం లేదనే వాదనలున్నాయి. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేసే వ్యవస్థ ఇక్కడ లేదు. పీయూసీ-1, పీయూసీ-2 లో సెమిస్టర్ విధానాన్ని తొలగించి వార్షిక పరీక్షలను ప్రవేశపెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా గత వీసీ ఏకపక్ష నిర్ణయం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. యూనివర్సిటీ ఏర్పాటైన నాటి కోర్సులే ఉన్నాయి తప్ప.. కొత్త కోర్సులేవి ప్రవేశ పెట్టడం లేదు. అకాడమిక్, పరీక్షల విభాగం మధ్య సమన్వయం లోపించందనే ఆరోపణలు ఉన్నాయి.

పాతుకుపోయిన మెస్ కాంట్రాక్టర్లు

ట్రిపుల్ ఐటీలో 9వేల మంది విద్యార్థులకు మూడు మెస్‌లు ఉన్నాయి. భోజన బాధ్యతలన్నీ మూడు క్యాటరింగ్ సంస్థలకు అప్పగించారు. ప్రస్తుతం ఉన్న మూడు సంస్థల కాంట్రాక్టు గడువు రెండేళ్ల కిందటే ముగిసింది. యూనివర్సిటీ అధికారుల ఆశీస్సులతో లోపాలున్నప్పటికీ కొనసాగుతున్నాయి. మెస్ కాంట్రాక్టరు చెప్పిందే ట్రిపుల్ ఐటీలో వేదంగా నడుస్తోంది. ఫుడ్‌పాయిజన్ జరిగి వందలాది మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైతే కఠిన చర్యలు తీసుకోలేని దుస్థితిలో ట్రిపుల్ ఐటీ అధికారులు ఉన్నారు. విద్యార్థుల భోజనంలో కప్పలు, బొద్దింకలు, వంటి కీటకాలు వచ్చినా చర్యల్లేవు. మెనూ పాటించకున్నా.. అడిగేవారు లేరు. ఇలా చెప్పుకుంటూ పోతే మెస్ కాంట్రాక్టర్లది పెద్ద కథే అవుతుంది.

కలవరపెడుతున్న మరణాలు

గతంలో ఎన్నడూ లేనివిధంగా గత రెండేళ్లలో విద్యార్థుల వరుస మరణాలు అందరినీ కలవరపెడుతున్నాయి. రెండేళ్లలో సుమారు 14 మంది విద్యార్థులు వివిధ కారణాలతో ప్రాణాలు విడిచారు. ఇందులో 9వరకు ఆత్మహత్య ఘటనలే ఉన్నాయి. యూనివర్సిటీలో పరిస్థితులు, సమస్యలే చాలా మంది విద్యార్థుల మరణాలకు కారణమయ్యాయి. సెమిస్టర్ విధానాన్ని తొలగించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. ఆత్మహత్యల కట్టడిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.



కార్మికులకు న్యాయం జరిగేనా?!

ట్రిపుల్ ఐటీలో మూడు మెస్‌లలో సుమారు 300 మంది కార్మికులు పని చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వీరికి వేతనాలు, ఇతర బెనిఫిట్స్ సదరు క్యాటరింగ్ సంస్థలు చెల్లించాలి. కానీ అరకొర వేతనంతో కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటు న్నారు. పనిచేస్తున్న వారందరికీ ఈఎస్‌ఐ కట్టడం లేదు. చాలాసార్లు కార్మికులు గత వైస్ ఛాన్స్‌లర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఇతర అధికారులకు అనేకసార్లు విన్నవించు కున్నా ఫలితం లేదు. యూనివర్సిటీ ఉన్నతాధికారులకు, మెస్ కాంట్రాక్టర్లకు మధ్య ఉన్న సంబంధాల వల్లనే కార్మికులకు న్యాయం జరగడం లేదనే వాదనలున్నాయి. ఈ కొత్త వైస్ చాన్స్‌లర్ న్యాయం చేస్తారని కార్మికులు ఆశిస్తున్నారు.

దందాలకు అడ్డాగా క్యాంపస్

ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కొందరికి అక్రమ ఉపాధి కేంద్రంగా మారింది. యూనివర్సిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా గత అధికారులు వ్యాపారాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లలో స్టాల్స్, యూనివర్సిటీలో సూపర్ మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయనే ఫిర్యాదులున్నాయి. స్థానిక గత వైస్ ఛాన్స్‌లర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ.. వారికున్న రాజకీయ పరపతితో అక్రమంగా వ్యాపారాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తూ విద్యార్థుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఈ విషయంపై విద్యార్థులు ఇటీవలే జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఫిర్యాదు చేశారు. అయినా ఎలాంటి చర్యలు లేవు. అక్రమంగా చేసే వ్యాపారులపై కొత్త వైస్ ఛాన్స్‌లర్ అయినా.. చర్యలు తీసుకుంటారో? లేదో? వేచి చూడాలి.!!

ట్రిపుల్ ఐటీలో వీటిపైన దృష్టి పెడితే..

- ఉద్యోగులు గ్రూపులుగా విడిపోయారు. సమన్వయం కొరవడింది. ఫలితంగా పరిపాలనలో లోపాలు తలెత్తి.. విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. గత రెండేళ్లుగా టీం వర్క్ అనేది యూనివర్సిటీలో లోపించింది.
- విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకునే వాతావరణం లేదు. సమస్యలను ముందుకు వచ్చి చెప్పే విద్యార్థుల నోరు మూయించే పనులు ఇప్పటి వరకు జరిగాయి.
- గత రెండేళ్లుగా మీడియాపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్‌లో ఉండే ఉన్నతాధికారులు ఇక్కడ క్యాంపస్ లోపాలు ఎక్కడ బయటపెడతారోననే భయంతో మీడియాను లోనికి రానియ్యడం లేదు. చివరికి రాష్ట్ర గవర్నర్ వచ్చినా.. మీడియాను మాత్రం అనుమతించలేదు. దీంతో జాతీయ రహదారి పక్కన గవర్నర్ ప్రెస్‌మీట్ పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.
- యూనివర్సిటీలో మీడియాపై ఉన్న ఆంక్షలు తొలగించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.
- విద్యార్థులకు వారి తల్లిదండ్రులు తీసుకొచ్చే ఆహారాన్ని అనుమతించడం లేదు. తెచ్చిన ఆహార పదార్థాలను గేటువద్దనే ఉంచేస్తున్నారు. గత వైస్ ఛాన్స్‌లర్ పెట్టిన ఈ నిబంధనపై ఎన్ని విమర్శలు వెల్లువెత్తినా పట్టించుకోలేదు.
- విద్యార్థులకు గత రెండేళ్ల నుంచి యూనిఫామ్స్ హాస్టల్‌లో పరుపులు, దుప్పట్లు వంటివి అందించలేదు. కనీసం క్రీడా పరికరాలను కూడా అధికారులు సమకూర్చలేదు. హాస్టళ్లలో బాత్‌రూమ్స్, స్నానపు గదుల్లో కిటికీలు వంటివి మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.
- ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలను పెంచి మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. 9 వేల మంది విద్యార్థులుంటే.. అందులో ఆరున్నర వేల మంది విద్యార్థులు బాలికలే ఉన్నారు. ప్రత్యేకంగా ఆసుపత్రిలో మహిళా వైద్య నిపుణులు లేరు. చిన్నచిన్న జ్వరాలకు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. కొంచెం తీవ్రమైనా.. వెంటనే విద్యార్థులను ఇళ్లకు పంపిస్తున్నారు. వైద్య సేవలు మెరుగుపరచడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నర్సింహస్వామి ఆలయంలో చోరీ

- ఆభరణాలు అపహరించుకుపోయిన దొంగలు
- వివరాలు సేకరించిన క్లూస్‌టీమ్
- గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసులు

భైంసా, అక్టోబర్ 20 : మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని నర్సింహనగర్ కాలనీ పరిధిలో గల నర్సింహ స్వామి మందిరంలో ఆదివారం వేకువ జాము వేళలో చోరీ జరిగింది. దొంగలు ఆలయంలోని గర్భగుడి ద్వారానికి వేసి ఉన్న తాళాలను పగులకొట్టి లోనికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. స్వామి వారి విగ్రహానికి అలంకరించిన వెండి అభరణాలను అపహరించుకపోయారు. 3.5 కిలోల వెండితోనున్న మకర తోరణం, 29 తులాలతో ఉన్న కీరిటాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా గర్భగుడి ఎదుట హుండి కింది భాగంలో పగులగొట్టి భక్తులు సమర్పించిన నగదు, కానుకలను చోరీ చేశారు. ఉదయం వేళలో నిత్యపూజల నిర్వహణ కోసం ఆలయ పూజారి గర్భగుడికి వద్దకు వచ్చిన సమయంలో చోరీ ఘటన వెలుగుచూసింది. సంబంధిత సమాచారం అందుకున్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్‌లు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. చోరీ ఘటన వివరాలను ఆలయ నిర్వాహక ప్రతినిధులు, పూజారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్ టీమ్‌లతో ఆధారాల సేకరణ కోసం చర్యలు చేపట్టారు. వేలిముద్రలను సేకరించారు. దొంగల అచూకీ తెలుసుకునేందుకుగాను పోలీసు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వైఫల్యాల మూలంగా హిందూ ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసాలు, దొంగతనాల ఘటనలు నిత్యకృత్యంగా మారిపోతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావ్ పాటిల్ ఆరోపించారు. ఆదివారం భైంసాలోని నర్సింహ స్వామి ఆలయంలో జరిగిన చోరి ఘటనపై స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. రోజు ఏదో ఒక చోట హిందూ ఆలయాల్లో వివిధ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ, సీఐ

జిల్లా ఆసుపత్రి స్టోర్ రూమ్‌లో మంటలు

- తప్పిన ప్రమాదం
- ఊపిరిపీల్చుకున్న రోగులు



చెలరేగుతున్న మంటలు,



ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నిర్మల్‌అర్బన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఆదివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఆసుపత్రిలోని పైఅంతస్తులో గల స్టోర్ రూమ్ నుంచి దట్టమైన పొగలు రావడంతో రోగులు, అలాగే డాక్టర్లు, వైద్యసిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. అగ్నిమాపక యంత్రంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో భారీ ప్రమాదం తప్పింది. దీంతో ఆసు పత్రిలోని రోగులు, డాక్టర్లు, సిబ్బంది ఊపిరి పీల్చు కున్నారు. ఈ ప్రమాదం కారణంగా స్టోర్‌రూమ్‌లోని కొంత సామగ్రి కాలిపోయింది. కాగా కొద్ది రోజుల క్రితం కూడా ఈ ఆసుపత్రిలో జరిగి అగ్నిప్రమాదంలో ఏసీలు కాలిపోయిన సంగతి తెలిసిందే.

● అగ్నిప్రమాదంలో నష్టం వాటిల్లలేదు : సూపరింటెండెంట్ సునీల్ కుమార్

నిర్మల్‌కల్చరల్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగలేదని సూపరిండెంట్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొదటి అంతస్తులోని శానిటేషన్ విభాగంలో కొద్దిపాటి మంటలు చెలరేగాయని తెలిపారు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు స్పందించి రక్షణ చర్యలు చేపట్టామని మంటలను ఆర్పి వేసినట్టు తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. అగ్నిమాపక, రెవెన్యూ, వైద్య సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకున్నామని విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని స్పష్టం చేశారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని, వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం ఏర్పడలేదని పేర్కొన్నారు.

పరిశ్రమ రద్దయ్యే వరకు పోరాటం

- గుండంపల్లి గ్రామస్థుల శపథం



కాపు సంఘ భవనంలో సమావేశమైన గ్రామస్థులు

దిలావర్‌పూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ ఇక్కడి నుంచి తరలిపోయే వరకు రాజకీయాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పోరాటం చేస్తామని గుండంపల్లి గ్రామస్థులు శపథం చేశారు. ఆదివారం గ్రామంలోని గురిడేరెడ్డి కాపు సంఘం భవనంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు సమావేశం అయ్యారు. ఇథనాల్ పరిశ్రమ వల్ల ఆరోగ్యపరంగా, వ్యవసాయపరంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉన్నందున ప్రస్తుతానికి రాజకీయాలను, పార్టీలను పక్కన పెట్టి ఉద్యమంలో పాలుపంచుకోవాలని గ్రామస్తులు కోరగా అందుకు నాయకులు ఒప్పుకున్నారు. పరిశ్రమ తరలిపోయే వరకు రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తామని నాయకులు అన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నప్పుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు. మన గుండంపల్లికి గ్రామస్తులందరూ కలిసి ఒకే మాటపై నిలబడతారన్న మంచిపేరు ఉండేదని, ఇప్పుడు కూడా దాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. త్వరలోనే గుండంపల్లిలో సైతం ప్రజాగళం బహిరంగ సభ పెట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులందరూ సంఘటితం కావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఒక్కచోట చేరిన పూర్వవిద్యార్థులు

సారంగాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చించోలి(బీ) గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పదోతర గతి 2003-2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు జనార్ధన్, ప్రభాకర్, శంకర్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

తానూర్, అక్టోబరు 20 : మండల కేంద్రం తానూర్‌లోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లాలో శనివారం నిర్వహించిన జోనల్ లెవెల్ కరాటే పోటీల్లో పాఠశాలకు చెందిన హెచ్.ఆరుషి అండర్ 14, పి.చైతన్య అండర్ 14లో 56కేజీల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. వీరికి పాఠశాల డైరెక్టర్ అవినాష్, కరాటే కోచ్ శ్రీరాముల సాయికృష్ణ, ఉపాధ్యాయులు అభినించారు.

కుంటాల మండలాన్ని సస్యశ్యామలం చేస్తా

- ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామరావుపటేల్

కుంటాల, అక్టోబర్, 20: (ఆంధ్రజ్యోతి) : రాబోయే రోజుల్లో కుంటాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి సస్యశ్యామలం చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కుంటాలలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గంలో గత పదినెలల కాలంలో దాదాపు మూడువేల కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెళ్లి కానుకగా తులం బంగారం పథకాన్ని అమలు చేయాలని, 4 వేల రూపాయల పెన్షన్, రుణమాఫీ, రైతు భరోసా తదితర పథకాలను వెంటనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. గత కొద్ది రోజుల నుంచి అంబకంటి, నందన్, తురాటి, బామ్ని రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం, రాబోయే రోజుల్లో వెంకూర్ చెరువు మరమ్మతులతో పాటు వంజర్, వానల్ పాడ్ రహదారి, అంబుగాం, దౌనెల్లి రహదారుల మరమ్మతులు చేయించేందుకు కేంద్ర ప్రభు త్వసహకారంతో మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ మేరకు 57 కళ్యాణలక్ష్మీ, 7 షాదీము బారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంత కుముందు సహకార సంఘం, ఐకేపీల ఆధ్వర్యంలో సన్నరకం, దొడ్డురకం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజారాం, డీటీ నరేష్ గౌడ్, మాజీ ఎంపీపీ అప్క గజ్జారాంయాదవ్, నాయకులు వెంగల్ రావు, గజేందర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్



కాంగ్రెస్ కండువా వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్

భైంసా, అక్టోబరు 20 : సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతియే రేవంత్ రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వధ్యేయమని ముథోల్‌నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం భైంసాలోని తన క్యాంప్ కార్యాలయంలో లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నియోజక వర్గ పరిధిలో సమస్యల పరిష్కారం కోసం బాధ్యతాయుతతో, అభివృద్ధి కోసం అంకితభావంతో పాటుపడుతున్నట్లుగా వివరించారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేసి ప్రయోజనం చేకూర్చేందుకు చిత్తశుద్ధితో చర్యలు చేపడుతున్నట్లుగా వివరించారు. పార్టీలో చేరుతున్న వారందరికి సముచిత స్థానం కల్పిస్తూ వారికి అన్ని విధాలుగా చేదోడు,వాదోడుగా నిలుస్తామని వెల్లడించారు. అభివృద్ధి ప్రక్రియ ఏకకాలంలో సాధ్యం కాదని దశలవారీగా ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకొని చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీని వీడి పార్టీలో చేరిన యువకులకు మాజీ ఎమ్మెల్యే పాటిల్, లోకేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుమ బెజ్జంకి ముత్యం రెడ్డి, ముథోల్ నియోజక వర్గ సేవాదల్ అధ్యక్షులు సోమ సుదీర్ రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో పార్టీ జిల్లా ప్రతినిధి ఓం ప్రకాష్ లడ్డా, యూత్ కాంగ్రెస్ ప్రతినిధి మహ్మద్ షఫీతో పాటు పలువురు పాల్గొన్నారు.